నేటి దినపత్రిక

18వ సంవత్సరం

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,11 ఫిబ్రవరి 2025 | 8 పేజీలు

## కేంద్రమంత్రి శ్రీనివాస వర్మకు
# ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఎన్డీయే కూటమి తరపున ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్ కార్యక్రమానికి ఏలూరు విచ్చేసిన కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమలు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మకు ఏలూరు జిల్లా బిజెపి నాయకులు వట్లూరు సిఆర్ రెడ్డి మహిళ కాలేజ్ వద్ద ఘన స్వాగతం పలికారు. జిల్లా బిజెపి అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్, పార్లమెంట్ కన్వీనర్ కట్నేని కృష్ణ ప్రసాద్, దెందులూరు అసెంబ్లీ కన్వీనర్ గుమ్మడి చైతన్యతో పాటు పలువురు మండల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు కేంద్ర మంత్రి వర్మకు స్వాగతం పలికి ఆయన వెంట నామినేషన్ కార్యక్రమానికి ర్యాలీగా తరలి వెళ్లారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు
# 59 మంది అభ్యర్థులు 72 నామినేషన్లు

**- ఆఖరి రోజు 29 మంది అభ్యర్థులు - 48 పత్రాలు దాఖలు**
**- నేడు 11న పరిశీలన - 13న ఉపసంహరణ**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఆఖరి రోజు29 మంది అభ్యర్థులకు చెందిన48 నామినేషన్లు దాఖలయ్యాయి. సంబంధిత అభ్యర్థులు సోమవారం కలెక్టరేట్లోరిటర్నింగ్అధికారి,జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి వారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ క్రమంలో అభ్యర్థులచేత రిటర్నింగ్అధికారి ప్రమాణం చేయించారు. ఫిబ్రవరి 03వ తేదీన నోటిఫికేషన్ వెలువడగా, 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగింది. సోమవారం తాజాగా 29 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఆఖరి రోజు దాఖలైన 48 నామినేషన్లతో కలిపి ఇప్పటి వరకు 59మంది అభ్యర్థులకు చెందిన 72నామినేషన్లు దాఖలయ్యాయి.నామినేషన్ల పరిశీలనప్రక్రియ 11న, ఉపసంహరణ 13న ఉంటుంది. పరిశీలన, ఉప సంహరణ పూర్తయిన తర్వాత బరిలో ఎంత మంది నిలుస్తారన్నది తేలుతుంది. దాని తర్వాత ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు గుర్తుల కేటాయింపు, ఇతర ప్రక్రియలుకొనసాగుతాయి.ఎమ్మెల్సీ నోటిఫికేషన్ వెలువడిన రోజు నుంచి నామినేషన్ల గడువు ముగిసే వరకు మొత్తం ప్రక్రియను ఆర్వో ఆదేశాల మేరకు ఏఆర్వో, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు పర్యవేక్షించారు. ఎన్నికల సెల్ అధికారులు ఇతర సాంకేతిక ప్రక్రియలను పూర్తిచేశారు. అభ్యర్థులకు పూర్తిసహాయ,సహకారాలు అందజేశారు. టిడిపి తరపున పేరాబత్తులరాజశేఖర్తమ నామినేషన్ దాఖలు చేశారు. వీరితోపాటు కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ,రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, నిమ్మల రామానాయుడు, వాసంశెట్టి సుభాష్, పాల్గొన్నారు.

## అట్టహాసంగా కూటమి
# అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరం నామినేషన్

**కేంద్రమంత్రి వర్మ,జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఉభయగోదావరి జిల్లాల మంత్రులు,శాసనసభ్యులు,ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరు**







**ఏలూరు,సూర్యబ్యూరో** : ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్ కార్యక్రమం పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగింది. టిడిపి, జనసేన, బిజెపి నాయకుల,కార్యకర్తలతో ఏలూరు నగరం కిక్కిరిసిపోయింది. కలెక్టర్ కార్యాలయం చుట్టూ పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో కూటమి నాయకులు హాజరయ్యారు.ఈకార్యక్రమానికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖమంత్రి,ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదేండ్ల మనోహర్, రాష్ట్రపర్యాటకం,సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రికందులదుర్గేష్,కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు డా.నిమ్మల రామానాయుడు,గొట్టిపాటి రవికుమార్, వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర తెలుగుదేశంపార్టీఅధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ,ఏలూరుశాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ,దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ , ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు , పోలవరం ఎమ్మెల్యే చిర్రిబాలరాజు,చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్‌కుమార్,రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ,

- తరువాయి 2లో..



## నులి పురుగుల నివారణ మాత్రలతో
# రక్తహీనత దూరం..

**- జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**

**భీమవరం,మేజర్‌న్యూస్:**జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా పట్టణంలో శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక బాలికొన్నత పాఠశాలలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి కార్యక్రమమును ప్రారంభించారు. తొమ్మిదవ తరగతి విద్యార్థుతో బెంచిపై కలిసి కూర్చుని ఆప్యాయంగా పలకరించారు. విద్యార్థులు అందరితో ఒకేసారి నులి పురుగుల నివారణ మాత్రలను వేసుకునేలా ఉత్తేజపరిచి స్వయంగా పరిశీలించారు.

- తరువాయి 2లో..

# పేద ప్రజలకు సొంత ఇల్లు ఇచ్చే వరకు పోరాటం


**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ**





**ఏలూరు,మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ),ఏలూరు ఏరియా సమితి,వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గత14రోజులుగా వివిధ డివిజన్లలో ఇళ్లస్థలాల పెంపుదల కోరుతూ నిర్వహించిన అర్జీలునమోదు కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులతోకలసి జిల్లా కలెక్టర్‌కు అర్జీలను అందించే కార్యక్రమంనిర్వహించారు.ఈ సందర్భంగా తమ్మిలేరు జన్మభూమి పార్కు వద్ద ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కెరామకృష్ణ మాట్లాడుతూ పేద ప్రజలకు గత ప్రభుత్వం ఇచ్చిన సెంటు భూమి ఇళ్ల స్థలం పేదవాడు నివాసం ఉండడానికి ఏమాత్రం సరిపోదని సిపిఐ పోరాటాలు నిర్వహించి జగన్మోహన్ రెడ్డికి ఎంత చెప్పినప్పటికీ వినలేదని, అందుకే జనం ఎన్నికల్లో జగన్ మాట వినకుండా అధికారం నుండి దించేసారని దుయ్యబట్టారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వం ఇచ్చిన సెంటు,సెంటున్నర భూమి ఏమాత్రం పేదవాళ్లు ఇల్లు కట్టుకోవడానికి సరిపోదని,

- తరువాయి 2లో..



## తాడేపల్లిగూడెం నియోజకవర్గ
# అభివృద్ధికి చర్యలు

**- ఎమ్మెల్యే బొలిశెట్టి చొరవతో నిధులు మంజూరు చేసిన సిఎం**

**అమరావతి/తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ విప్ శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తాడేపల్లిగూడెం నియోజకవర్గ నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయవల సిందిగా ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు. పెంటపాడు మండలం కేవన్ రోడ్డు

- తరువాయి 2లో..

# వినూత్న ఆవిష్కరణలకు కేంద్ర బిందువుగా నిట్

**– ఏపి ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అంటే ఒక విద్యా సంస్థ మాత్రమే కాదని, పరిశోధనలు, వినూత్న ఆవిష్కరణలకు కేంద్ర బిందువు అని ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు తెలిపారు. నిట్ ప్రాంగణంలోని సర్వేపల్లి రాధాకృష్ణన్ భవన సముదాయంలో భారత ప్రభుత్వ ఆధీనంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (డిఎస్ఐఆర్) రూ 7.50 కోట్ల ఆర్థిక సహకారంతో నూతనంగా ఏర్పాటు చేసిన డిఎస్ఐఆర్ –కామన్ రీసెర్చ్ టెక్నాలజీ డెవలప్మెంట్ హబ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి. రమణారావు మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా పునరుత్పాదక శక్తి వనరులు, విద్యుత్ రంగాల్లో ఆవిష్కర్తలు నాణ్యమైన పరిశోధనలు చేపట్టాలన్నారు. ఎవరైతే ఎక్కువ సమయాన్ని ప్రయోగశాలకు కేటాయిస్తారో వారికి కొత్త కొత్త ఆలోచనలు పుట్టుకొస్తాయని చెప్పారు. పరిశోధనా ఫలాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్ళటమే ఆవిష్కర్తల పరిశోధన కృషికి, నిబ్బద్ధతకు కొలమాణమని సూచించారు. రూ 7.50 కోట్ల ప్రాజెక్ట్ ను ఏపీ నిట్ కి తీసుకురావటానికి కృషి చేసిన ఆచార్యులు డాక్టర్ సందీప్, డాక్టర్ శంకర్ ను ప్రత్యేకంగా అభినందించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (డిఎస్ఐఆర్) శాస్త్రవేత్త –జీ, కామన్ రీసెర్చ్ టెక్నాలజీ డెవలప్మెంట్ హబ్ (సిఆర్టిడిహెచ్, న్యూ ఢిల్లీ) విభాగాధిపతి డాక్టర్ విపిన్ సి శుక్లా మాట్లాడుతూ దేశంలో సింహభాగం వ్యాపారాలను నిర్వహించేది సూక్ష్మ, చిన్న మధ్య తరగతి పరిశ్రమలేనని,అవి మరింత పురోగతి సాధించేలా ప్రోత్సహించడమే ఈ హబ్ ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ జిఆర్కే.శాస్త్రి, డిఎస్ఐఆర్ (న్యూ ఢిల్లీ) శాస్త్రవేత్తలు డాక్టర్ కైలాష్ పెట్కర్, డాక్టర్ రంజిత్ భైర్వా మాట్లాడుతూ డిఎస్ఐఆర్ హబ్ ప్రాధాన్యత, హబ్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రాజెక్టు ఆఫీసర్లు, ఆచార్యులు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ పి.శంకర్ మాట్లాడుతూ ఏపీ నిట్ లో ఏర్పాటుచేసిన ఈ హబ్ దేశంలో 18వదికాగా, ఎన్ఐటీల్లో మొట్టమొదటిదని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమదారులు ఎవరైనా ఈ హబ్ కల్పిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. అనంతరం ప్రొఫెసర్ రమణారావు, శాస్త్రవేత్తలు కైలాస్ పెట్కర్, రంజిత్ భైర్వాను ఆచార్యులు శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా డైరెక్టర్, డిఎస్ఐఆర్ శాస్త్రవేత్తలు హబ్‌ను పరిశీలించి పరిశోధన పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జీబి వీరేష్ కుమార్, విభాగాధిపతులు డాక్టర్ టి.రమేష్, డాక్టర్ రఫీ మహమ్మద్, డాక్టర్ వినోత్ కుమార్ రాజా, ఆచార్యులు డాక్టర్ కిరణ్ తీపర్తి, డాక్టర్ శ్రీకాంత్ అల్లంశెట్టి, డాక్టర్ గుర్రాల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మన్యం బంద్‌ని విజయవంతం చేయాలి



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** ఈనెల 11,12వతేదీలలో జరిగే రాష్ట్రవ్యాప్త మన్యం బంద్‌ని విజయవంతం చేయాలని ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు కారం రాఘవ, మండల చాంబర్ అధ్యక్షులు బన్నే బుచ్చి రాజులు కోరారు. మండల కేంద్రంలోని సింగన్న పల్లి కమ్యూనిటీ హాల్లో ఆదివాసి ముఖ్య నాయకుల సమావేశం సోమవారం జరిగింది.

ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు 1/ 70 చట్టంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు అవగాహన రాహిత్య వ్యాఖ్యలకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 12వ తేదీన రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ చేయడం జరుగుతుందనితెలియజేశారు. టూరిజ పారిశ్రామికవేత్తల సమావేశంలో షెడ్యూల్ ప్రాంతంలో ఎస్టీలు కోట్లలో పెట్టుబడులు పెట్టలేరని ఎస్టీలను కించపరుస్తూ 1/70 భూ బదలాయింపు నిషేధ చట్టాన్ని సవరణ చేయడానికి ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని శాసనసభ స్పీకర్ చింత కాయల అయ్యన్నపాత్రుడు కలెక్టర్లకు సూచించడాన్ని నిరసిస్తూ ఈనెల 12వ తేదీన రాష్ట్రవ్యాప్తం మన్యం బంద్‌కు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ పిలుపు నిచ్చినట్లు తెలియజేశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎస్టీల పేరుమీద నాన్ ట్రైబల్ కోట్లాది రూపాయలు పెట్టుబడి పెడితే తరువాత వారు అడ్డం తిరిగితే ఇబ్బంది కదా అంటూ ఆదివాసీలను కించపరుస్తూ చులకనగా మాట్లాడిన అయ్యన్న పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి వెంటనే అరెస్టు చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో అచ్చయ్యపాలెం సర్పంచ్ కుంజా వెంకటేశ్వరరావు, కోట రామచంద్ర పురం సర్పంచ్ ఉయ్యికే బుజ్జి, జిల్లా జనరల్ సెక్రెటరీ సోడెం ముక్కయ్య, ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కార్యదర్శి తెల్లం లక్ష్మణరావు, కోయ రాజమండ్రి సర్పంచ్ రవ్వ నాగు, తెల్లం రాజు తదితరులు పాల్గొన్నారు.

# గత ఐదేళ్లలో ఏపీలో రూ.3,707.43 కోట్లు సిఎస్ఆర్ నిధులు ఖర్చు

**ఎంపీ పుట్టా మహేష్ ప్రశ్నకు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్**



**దిల్లీ/ఏలూరు, సూర్యబ్యూరో :** ఏపీలో ప్రత్యేకించి ఏలూరు జిల్లాలో గత ఐదేళ్లలో రిజిస్టర్ చేసుకుని ప్రస్తుతం పని చేస్తున్న కంపెనీలు ఖర్చు చేసిన సిఎస్ఆర్ నిధుల వివరాలపై ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ పార్లమెంట్ లో అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఏలూరు జిల్లాతో సహా ఏపీలో మొత్తం 15,635 కంపెనీలు పనిచేస్తున్నాయని, 2018–19 నుండి 2022– 23 ఆర్థిక సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌లో రూ.3707.43 కోట్లు సిఎస్ఆర్ నిధులుఖర్చు చేసినట్లు కేంద్రమంత్రి బదులిచ్చారు. మొత్తం 25విభాగాలకు ఈనిధులు కేటాయించగా,వాటిలో విద్యారంగానికి రూ.734.68 కోట్లు, ఆరోగ్య రంగానికి రూ.1050.49 కోట్లు, జీవనోపాధి మెరుగుదలకు రూ. 237.43 కోట్లు, గ్రామీణాభివృద్ధికి రూ.706.47 కోట్లు ఖర్చు చేసినట్లు కేంద్రమంత్రి తెలిపారు.

# పేద ప్రజలకు సొంత ఇల్లు ఇచ్చే వరకు పోరాటం

మొదటిపేజి తరువాయి

పేదవాడు ఆత్మగౌరవంతో బ్రతకాలంటే,తనకుటుంబంతో ఆఇంట్లో జీవించాలని అందుకు తాము అధికారంలోకి వస్తే పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లుగా పెంచి ఇస్తామని రాష్ట్ర ప్రజలకు వాగ్దానం చేశారని గుర్తు చేశారు. అందుకే భారత కమ్యూనిస్టు పార్టీ కూటమి ప్రభుత్వం చెప్పిన విషయాన్ని అమలు చేయమని కోరుతూ పేదవాడికి సొంతిల్లు దక్కించడం కోసం అర్హులైన వారందరి నుండి అర్జీలను నమోదు చేయించిందన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పట్టణ ప్రాంతాలలో సెంటు ఇళ్ళ స్థలం, గ్రామీణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇళ్ల స్థలం మంజూరు చేసి అట్టహాసంగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి ఇల్లు నిర్మాణం చేయడం మరిచిపోయిందని విమర్శించారు.రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు,జిల్లా కార్యదర్శి మండల కృష్ణ చైతన్య ప్రసంగించారు. అనంతరం ఏలూరు ఆర్డీవో అంబరిష్‌కి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ లబ్ధిదారుల నుండి సేకరించిన అర్జీలను అందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సమితి సహాయ కార్యదర్శి కురెళ్ళ వర ప్రసాద్,జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొండేటి బేబి,జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా,మావూరి విజయ,బళ్ల కనక దుర్గారావు,నాగం అచ్యుత్, ఏరియా కార్యవర్గ సభ్యురాలు కొల్లూరి సుధా రాణి,గొర్లి స్వాతి, ఉప్పులూరి లక్ష్మీ, భవాని,ఏరియా సమితి సభ్యులు బి.కృష్ణ ప్రసాద్,ఉప్పులూరి రవి,కొంపల్లి కృష్ణమాచార్యులు,పొట్టేలు పెంటయ్య,ఆలూరి రమేష్,బి.శ్రీదేవి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మన్నవ యామిని,కొండేటి రాంబాబు,జిజ్జువరపు సురేంద్ర, లక్కపాము చిట్టిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖరం నామినేషన్

మొదటిపేజి తరువాయి

నరసాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్,తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ,ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జిరెడ్డి అప్పలనాయుడు, ఏపీఎస్ఆర్టీసీ విజయ నగరం జోనల్ చైర్మన్ దొన్నుదొర,ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేనపార్టీ అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు (చినబాబు),టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, జనసేన రాష్ట్రకార్యదర్శి, దెందులూరు సమన్వయకర్త ఘంటసాల వెంకటలక్ష్మి ,ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ జుత్తుగ నాగరాజు,ఏలూరు నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు నారా శేషు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. నామినేషన్ సందర్భంగా ఏలూరులోని అమీనా పేటలో ఉన్న టీడీపీ జిల్లాపార్టీకార్యాలయంనుంచి భారీర్యాలీ నిర్వహించారు.. ఈర్యాలీలో భారీ సంఖ్యలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణ మాత్రలతో రక్తహీనత దూరం..

మొదటిపేజి తరువాయి

ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు బయట అమ్మే పానీ పూరీలు, నూడిల్స్, వివిధ రకాల తినుబండారాలను అస్సలు తిన కూడదు సూచి ంచారు. వీలైనంత ఎక్కువగా ఇంటి వద్ద అమ్మ చేసిన వంటకాలనీ తినాలని అన్నారు. నులిపురుగులు ప్రమాదక రమైనవని అన్నారు. వీటివల్ల రక్తహీనతతో పాటు అనేక రకముల ఆనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. 19 సంవ త్సరములు వయసులోపు కలిగిన పిల్లలందరూ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రను వేసుకుని ఆరోగ్యంగా ఉండాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కే పి.ఓ డాక్టరు సిహెచ్. భావన,డిఎం అండ్‌హెచ్‌ఓ డాక్టర్ బి.భాను నాయక్,డిఈఓ ఇ.నారాయణ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి సుజాత రాణి,మధ్యాహ్న భోజన పథకం కోఆర్డినేటర్లు కె.కృష్ణారావు,హెచ్.ఎంవిఎంరాధ కృష్ణ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెం నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు

మొదటిపేజి తరువాయి


నుండి బోడపాడు వరకు రోడ్డు నిర్మాణం కొరకు కోటి 60లక్షలు నిధుల మంజూరు చేయవలసిందిగా ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు.అందుకుసానుకూలంగా స్పందిం చారు. చంద్రబాబు ముఖ్యమంత్రి ఉన్నతాధికారులను నాబార్డు నిధులు విడుదల చేయ వలసిందిగా ఆదేశిం చడం జరిగింది. అదే విధంగాకోకో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను, ఇంటర్నే షనల్ మార్కెట్ తగ్గట్టుగా రేటు కల్పించవలసిందిగా ముఖ్యమం త్రిని కోరారు. అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిచి ఉన్నత అధికారులకు తగినచర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొమ్ముగూడెంకు చెందిన కోకో రైతులు వట్టికూటి వెంకట రామారావు,గారపాటి శ్రీనివాస్, ఉప్పలపాటి వీర్రాజు పాల్గొన్నారు.


## వృద్ధ దంపతుల ఆత్మహత్యాయత్నం

**భార్యమృతి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భర్త**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు ఆరో డివిజన్ సుంకరవారి తోట లో వృద్ధ దంపతులు పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేసు కున్నట్టు సమాచారం.భార్య దుర్గ మల్లేశ్వరి (74) మృతి. ఆయుష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భర్త కోట్ని జగ్గారావు 77 సంవ త్సరాలు. పక్షవాతంతో మంచం మీదే ఉంటున్న జగ్గా రావు. ఆత్మహత్యకు కారణాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

## మాజీ సర్పంచ్ తాళ్లూరి సాంబశివారెడ్డికి నివాళులు





**చింతలపూడి,మేజర్‌న్యూస్:** ఎర్రగుంటపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ తాళ్లూరి సాంబశివారెడ్డి 11 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు సాంబశివ రెడ్డి విగ్రహం వద్ద వారి సతీమణి మాజీ జడ్పిటిసి తాళ్లూరి రాధా రాణి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ,ప్రజలు పెద్దలు నాయకులు అందరూ కలిసి నివాళులర్పించిన అనంతరం అన్నసంతర్పణ చేశారు.

# వైభవంగా లక్ష్మీనరసింహుడు కళ్యాణం





**– పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే 'మద్దిపాటి '**

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** స్వయంభూ శ్రీలక్ష్మ నరసింహ స్వామి దివ్య కళ్యాణ మహోత్సవాలను పురస్కరించుకుని గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, ఆలయ ఫౌండర్ ట్రస్ట్ సభ్యులు నివృత్తి రావుస్వామివారికి సాంప్రదాయ బద్ధంగా పట్టు వస్త్రాలను సమర్పించారు. శ్రీవారి ప్రధాన దేవాలయానికి దత్త దేవాలయమైన ఐ.ఎస్.జగన్నాధపురం లోని సుందరగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో ఈ నెల 8వ తేది నుంచి ప్రారంభమై కళ్యాణోత్సవాలు 12వ తేదీ తో ముగియనున్నట్లు ఆలయ ఇంచార్జ్ ఈ ఓ వేంద్ర తినాధరావు తెలిపారు.ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం ఆలయ దిగువ కళ్యాణ మండపానికి స్వామి అమ్మవార్లను మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో తోడుకొని వచ్చి ముందుగా ఆలయ పరిసరాలను సుబ్రపరిచి అరటిబోదులు, మామిడి తోరణాలు, విశేష సుగంధ భరిత పుష్పమాలికులతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికపై స్వామి అమ్మవార్లను ఉంచి మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, వేద పండితులు మంత్రోచ్ఛారణలతో వేదికపై అర్చకులు స్వామివారిని పెండ్లి కుమారునిగాను అమ్మవార్లను పెండ్లి కుమార్తెలను అలంకరించి శుభ సమయానికి స్వామి అమ్మవార్ల శిరస్సులపై జీలకర్ర బెల్లం ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో నవగ్రహ మండపం లోని నవగ్రహాలకు ప్రత్యేక పూజులు జరిపినట్లు ఆలయ అర్చకులు సంతోష్ శర్మ తెలిపారు.భక్త జనం స్వామివారిని దర్శించుకుని దాతలు ఏర్పాటుచేసిన శ్రీ స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ మండల పార్టీ నాయకులు పోలిన శ్రీనివాస్,మల్లిపెద్ది వెంకటేశ్వరరావు,పాకలపాటి గాంధీ,దేవరపల్లి వీరస్వామి చౌదరి, మద్రాస్ రాము,మొగతడకల ఓం ప్రకాష్, యేపూరి దాలయ్య, కిషోర్, యిమ్మడి రత్నాజీ, మట్టపర్తి రూపేష్ కుమార్,రేగంటిరాంబాబు,మాసిరెడ్డిగంగాధరరావు,దాకారపు నరసింహ మూర్తి, కోట అంజిబాబు, జుత్తిగ శ్రీనివాసరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆలయ సిబ్బంది,మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# 11,12 తేదీల్లో జరుగుతున్న బంద్ విజయవంతం చేయండి

**– ఆదివాసి హక్కుల పై పాలకుల దాడిని ఎదుర్కొందాం!**

**ఏలూరు,మేజర్ న్యూస్:** 1/70 రెగ్యులేషన్ రద్దు చేయకుండా ఉండటమే కాదు, పిసా చట్టం, అటవీ హక్కుల రక్షణ చట్టం 2005 వంటి అని ఆదివాసీ హక్కుల రక్షణ చట్టాలనూ యధా ప్రకారం అమలు చేయాలని కోరుతూ ఈ నెల 11,12 తేదీలలో జరిగే ఏజెన్సీ బంద్ విజయవంతం చేయాలని రైతుకూలీ సంఘం (ఆం.ప్ర) గౌరవ అధ్యక్షులు ఇల్లా రామిరెడ్డీ ,జిల్లా కార్యదర్శి కుంజం రామారావు,ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి షేక్ బాషా కోరారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మరల అధికారంలోకి వచ్చిన వెంటనే ఇక్కడ ఏర్పడిన మెజారిటీని చూసుకుని, కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఉన్న డబల్ ఇంజన్ సర్కార్ అని చెప్పే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ అండతో మరొకసారి 1/70 చట్టాన్ని రద్దు చేయడానికి బయలుదేరింది. ప్రభుత్వం మనసులోని మాటను మంత్రి అయ్యన్నపాత్రుడు టూరిజం సదస్సులో పెట్టుబడిదారుల ముందు వెల్లడి చేశారు. వాస్తవానికి 1996-2001 సంవత్సరాల మధ్య 1/ 70 చట్టాన్ని సవరించాలని నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దగ్గర నుండి శాసనసభ కమిటీ నివేదికల దాకా అనేక ప్రయత్నాలను వారు సాగించారు. 2000 సంవత్సరంలో చింతపల్లి బాక్సైటు ను తవ్వకాలకు రస్ అల్ కైమా వంటి బహుళ జాతి కంపెనీ కనుమతిస్తూ నాటి తెలుగుదేశం ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి వ్యతిరేకంగా విస్తృతమైన ఆదివాసి ఆందోళనలుసాగాయి. వీటి కండగా డాక్టర్ బి.డి.శర్మ,ఎస్సార్ శంకరన్,ఎం ఓంకార్ వంటి వారిల సంఘీభావపు పోరాటాలు నాటి ప్రభుత్వ ప్రయత్నాలను వెనక్కి నెట్టేలా చేశాయి.మరల ఇప్పుడు 1/ 70 చట్టం రద్దు చేయాలని పేరుతో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. అందుకు నిరసనగా ఈ నెల 11,12 తేదీలలో జరిగే ఎజెన్సీ బంద్ విజయవంతం చేయాలని కోరారు.

# విద్యార్థి దశ నుంచే రహదారి భద్రత నియమాలపై అవగాహన





భీమడోలు,మేజర్‌న్యూస్: విద్యార్థిదశ నుంచేరహదారి భద్రత నియమాలపై అవగాహన పెంచుకుంటే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఉప రవాణా కమిషనరు షేక్ కరీమ్ అన్నారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగముగా సోమవారం భీమడోలు దిపాల్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల నందు నందు విద్యార్థులకు ,సిబ్బందికి రహదారి భద్రతపై రవాణా శాఖ తనిఖీ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భముగా కరీమ్ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం నేరమే కాకుండా, రహదారి నియమ నిభందనలు పాటించకపోవడం వాహన చోదకులతో పాటూ ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదమన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి,హెల్మెట్, సీటు బెల్ట్ ధరించి డ్రైవింగ్ చేయడంవలన కలిగే ప్రయోజనానాలను విద్యార్థులకు కరీమ్ వివరించారు. రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, మద్యపానం చేసి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపరాదన్నారు. సమారిటన్‌లా గురించి విద్యార్థులకు వివరించారు. రహదారి ప్రమాదనికి గురైనవారిని రక్షించేందుకు మొదటి 60 నిమిషాల సమయం ఎంతో విలువైనదని, దీనినే గోల్డెన్ హవర్ గా పిలుస్తారన్నారు. ఆ సమయంలో బాధితులను ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించే కార్యక్రమం చేపట్టటం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమములో పాఠశాల యజమాన్యము,సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు, వాహన తనిఖీ అధికారులు ఎస్. జగదీష్, అజ్మీరా బద్దు, కళ్యాణి, నరేంద్ర బాబు పాల్గొన్నారు.

## గన్నవరం రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం



**ఏలూరు,మేజర్ న్యూస్:** గవర్నమెంట్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో, గన్నవరం రైల్వే స్టేషన్ సమీపంలో ఎవరో గుర్తు తెలియని సుమారు 40-45 సం.ల వయస్సు కలిగిన పురుషుడు గుర్తు తెలియని రైలు బండి నుంచి జారిపడి మృతి చెందాడు. మృతుని ఎత్తు సుమారుగా 5.6, నలుపు జుట్టు, నల్లని గెడ్డం, సామాన్య దేహదారుడ్యము. మృతుడు తెలుపు రంగు పొడవు చేతుల చొక్క, తెలుపు రంగు కట్ బనియన్, నీలం రంగు కట్ డ్రాయర్ కలిగి ఉన్నాడు. మృతుని తాలూకా ఎవరూ లేని కారణముగా మృత దేహమును ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి శవాగారం నందు భద్రపరిచినట్లు ఎస్ఐ తెలిపారు. ఏలూరు రైల్వే ఎస్ఐ. సైమన్ 9989219559 కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులకు ఆల్ బెండజోల్ మాత్రలు పంపిణీ



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో .ప్రాథమిక పాఠశాలలో హైస్కూలు ప్రైవేట్ స్కూలు నందు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించి. 2 నుండి 19 సంవత్సరాల వయసు వారికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ మాత్రలు ప్రతి విద్యార్థికి భోజనం చేసిన తర్వాత మింగించడం జరిగిందని. 95శాతం మాత్రలు అందించడం జరిగిందని అలాగే ఎవరైనా విద్యార్థులు స్కూలుకు రానివారు ఉంటే వారికి 17వ తేదీన మాప్ అప్ కార్యక్రమంలో మాత్రలు వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం నవ్య జీవన్. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. పీహెచ్ ఎన్ పి.ఎలిజిబెత్. సూపర్వైజర్లు ఎస్ కె అమలేశ్వర రావు. డి. కమల. ఐసిడిఎస్ సూపర్వైజర్లు సత్యవేణి. మంగ. ప్రధానోపాధ్యాయులు. ఏఎన్ఎం లు ఎం.ఎల్.హెచ్.పి లు హెల్త్ అసిస్టెంట్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాపు సంఘం ముదినేపల్లి అధ్యక్ష కార్యదర్శులుగా పి డి గోపాలకృష్ణ,అల్లాడి సతీష్





ముదినేపల్లి ,మేజర్ న్యూస్ : జాతీయ కాపు సంఘం ముదినేపల్లి మండలం అధ్యక్ష , కార్యదర్శులుగా పోకల దేవేంద్ర గోపాలకృష్ణ , ప్రధాన కార్యదర్శిగా అల్లాడి సతీష్ లను నియమించినట్లు సంఘం కైకలూరు ఇన్చార్జ్ బెల్లంకొండ వెంకన్నబాబు ఒక ప్రకటనలో తెలిపారు. మరో ప్రధాన కార్యదర్శిగా అబ్బిశెట్టి నరేష్ , ఉపాధ్యక్షులుగా వడ్లాని ఆంజనేయులు,మరో ఉపాధ్యక్షులుగా సూదాబత్తుల వెంకటరమణ,కోశాధికారిగాదాసరి ఉమామహేశ్వ రరావులకు నియామాకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు , కాపు సంఘ నాయకులు అభినందించారు.

# మండవల్లి వెలమపేటలో రోడ్ల పైకి నీరు - కాలనీలో దుర్వాసన





**మండవల్లి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మండవల్లిలో డ్రైనేజీ పనులు పూర్తి కాకపోవటం,రోడ్డు నిర్మాణంలో తీవ్ర జాప్యం జరగటంతో మురుగు నీరు పెద్ద ఎత్తున నిలబడి వెలమపేటలో సీసీ రోడ్డుపైకి చేరి దుర్వాసన వ్యాపిస్తుండటంతో గృహస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇండియన్ బ్యాంక్ ముందు నుండి వెలమపేట చివరివరకు ఒకపక్క రోడ్డును తవ్వేసి సుమారు 45 రోజుల నుండి అలాగే వదిలి వేయటంతో డ్రైనేజీ మీరు మొత్తం తవ్విన ప్రాంతంలో నిలబడి కాలువలలా తయారయింది.ఈ నీరు పొంగి రామాలయం ముందు భాగంలోని సీసీ రోడ్డుపైకి వచ్చాయి. డ్రైనేజీ నీరు ఎటూ కదలక వారాల తరబడి నిలబడి ఉండటంతో దోమల వ్యాప్తి తో పాటు భరించరాని దు ర్వాసనలతో ముక్కులు మూసుకొని ప్రయాణించాల్సి వస్తుందనీ ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా క న్వీనర్ టి.అప్పారావు,కూటమి నాయకుడు నల్లా వెంక టేశ్వరరావు,తేలు శ్యామల, మరడాని సహదేవుడు,సత్యవతి,శ్రీనివాసరావు తదితరులు వాపోయారు. నెలల తరబడి మురుగు నీరు నిలబడి ఉండటంతో జ్వరాలు,చర్మ సంబంధిత రోగాలు వస్తున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ ప్రాంతంలో రోడ్డు వే యటానికి కాంట్రాక్టర్, అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నార ని. రోడ్డు నిర్మాణం సరే కనీసం మురుగు నీరు పోయే మార్గం అయినా చూపండి మహాప్రభో అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారు సమస్య పరిష్క రించ కుంటే ధర్నా చేస్తామని అప్పారావు,నల్ల వెంకటే శ్వర రావు పేర్కొన్నారు. అధికారులు సమస్య పట్టించుకుం టారు గాలికి వదిలేస్తారో వేచిచూడాల్సి ఉంది.

## ఎమ్మెల్సీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కె.సునీత రాక



**ఏలూరు,మేజర్ న్యూస్:** తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల పరిశీలకురాలు కె.సునీత సోమవారం ఏలూరు చేరుకున్నారు. ఈసందర్భంగా ఎన్నికల పరిశీలకురాలు కె.సునీత కు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.వెట్రిసెల్వి మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకురాలు కె.సునీతను జిల్లా ఎస్పీ కె.పి.ఎస్ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల నామినేషన్ల దాఖలు, తదితర అంశాలను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్ కె.పి.ఎస్ కిషోర్‌ను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి,జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్ కూడా వారితో పాటు వున్నారు.

## బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ సోమవారం నిర్వహించిన దాడులలో కొడమంచిలిలో ఎస్.వెంకట నారాయణ అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 6 మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో ఎస్ఐ లు జి.రఘు, పి.మహేష్ సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియ చేశారు.

## చిన్నారులకు శిశు ఆధార్ సేవలు - ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎం.ఎస్. రాజు

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ,కామన్ సర్వీస్ సెంటర్ల ఆధ్వర్యంలో 0–5 సంవత్సరాల చిన్నారులకు ఉచిత ఆధార్ సేవలు ప్రభుత్వ ఆస్పత్రి నందు ప్రారంభించామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎం.ఎస్.రాజు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని కామన్ సర్వీస్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో డా.రాజు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పుట్టిన పిల్లలకు బర్త్ సర్టిఫికెట్‌తో పాటుగా ఆధార్ నమోదు చేయాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు

. ఈ కార్యక్రమంలో గైనిక్ విభాగ అధిపతి డాక్టర్ లావణ్య,నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మి,రంగ లక్ష్మి, కామన్ సర్వీస్ సెంటర్ నుండి వివిఎల్ ఈ హరి ప్రసాద్ పాల్గొన్నారు.

# నిజాయితీ, సత్యానికి నిలువెత్తు రూపం ప్రతాప్ నాయుడు

### – దివ్యజ్ఞాన సమాజం సభ్యులు




**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు తండ్రి ప్రతాప్ నాయుడు నిజాయితీకి నిలువెత్తు రూపమని వశిష్ట దివ్య జ్ఞాన సమాజం ప్రతినిధులు అన్నారు. సోమవారం మండలంలోని సరిపల్లి గ్రామంలో బందారు వీర సూర సత్య ప్రతాప్ నాయుడు సంస్మరణ సభ నిర్వహించారు. మాధవ నాయుడు నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు ఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బందారు మాధవ నాయుడు మాట్లాడుతూ మా తండ్రి తన స్వగ్రామం లో అందరిలో ఒక్కడిగా మేలిగేవారని అన్నారు. సరిపల్లి గ్రామ అభివృద్ధి కోసం ఎప్పుడూ తాపత్రయ పడేవారని అన్నారు. ఆయన ఎల్లప్పుడూ నీతి, నిజాయితీ తో ఉండేవారని అన్నారు. ఆయన సాధారణ జీవితం గడిపేవారని, ఎవ్వరిపై ఆధార పడకుండా, ఆయన చూపించిన మార్గంలో అందరిలో ఒక్కడిగా ఉంటున్నానని అన్నారు. మా తండ్రి ప్రతాప్ నాయుడు మా మధ్య లేకపోయినా దివ్య జ్ఞాన సమాజం ద్వారా మంచి కుటుంబాన్ని అందించారని అన్నారు. భవిష్యత్తులో కూడా నరసాపురం శాఖ దివ్యజ్ఞాన సమాజం కార్యక్రమాలు నిరంతరాయంగా జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి సీతా రామచంద్రరావు, కర్రి బాలాజీ, గంధవళ్ళ సుబ్రమణ్యం, సవరం వెంకటేశ్వరరావు, ఎమ్. లక్ష్మి, తాడిమేటి వెంకటరమణ, షేక్ శిలార్ సాహెబ్, బందారు భాగ్యలక్ష్మి, దేవరపు నాని, ఆరేటి రాజా, బందారు పటేల్ నాయుడు, కేదాసు యోగేంద్ర, శోభన రావు, యాతం పాండురంగారావు, మోపిదేవి శ్రీను, కురెళ్ళ అర్జునరావు, గంధం సత్యనారాయణ(భువ), పుప్పాల శివ, రేఖపల్లి సురేష్, బట్టు నాగేశ్వరావు, దాసరి హరి, ఆరవ రాంబాబు, మంచిగంటి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్‌కి స్వాగతం పలికిన జనసేన నాయకులు



**ఏలూరు,మేజర్ న్యూస్:** కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్ సందర్భంగా ఏలూరు విచ్చేసిన ఏలూరు జిల్లా ఇంచార్జీ మంత్రి,పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్‌కి నేషనల్ హైవే వద్ద సోమవారం పలువురు జనసేన నాయకులు స్వాగతం పలికారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు (చినబాబు), ఉంగుటూరు ఎమ్మెల్యే పట్సమట్ల ధర్మరాజు,ఉండి జనసేన ఇంచార్జీ జుత్తుగ నాగరాజు,జిల్లా నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికిన ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు.

## మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ



**ఏలూరు,మేజర్ న్యూస్:** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం రిజర్వ్ పోలీసులైన్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల నందు పిల్లలకు నులిపురుగుల మాత్రలు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్. మాలిని మాట్లాడుతూ ఆరోగ్యమే మహా మహాభాగ్యమని పిల్లలు అందరూ ఆరోగ్యంగా ఉండాలి అని పిల్లలకు నులిపురుగు మాత్రలు ప్రతి సంవత్సరం వేయిస్తున్నామని తెలిపారు. ఈ నులి పురుగులు ఎలా ఏర్పడతాయి అలాగే వాటి వల్ల కలిగే వ్యాధుల గురించి వివరించారు వాటితో పాటు చేతులు ఎలా శుభ్రపరుచుకోవాలి తదితర ఆరోగ్య జాగ్రత్తలపై విద్యార్థులకు ఆమె వివరించారు. ముందుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్.మాలిని, ప్రోగ్రాం అధికారి డా.నరేంద్ర కృష్ణ టాబ్లెట్ వేసుకుని ఆ తరు వాత పిల్లలకు టాబ్లెట్స్ వెయ్యడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే జిల్లా ప్రోగ్రామ్ అధికారి డా: నరేంద్ర కృష్ణ , నరసింహారావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రగతి, జిల్లా మేనేజర్ నరేష్. బొప్పన, తదితరులు పాల్గొన్నారు

## గొంది, చిట్టవరం గ్రామాల్లో మాజీ మంత్రి కొత్తపల్లి ప్రచారం



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజ శేఖర్‌ను గెలిపించాలని కోరుతూ మాజీ మంత్రి, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఓట్లు కలిగిన వ్యక్తులను కలిసి ఎన్డీఏ కూటమి అభ్యర్థికి ఓటు వేయవలసిన ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా సుబ్బారాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి పదంలో నడుస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వివిధ రంగాల వారికి చెల్లించ వలసిన బకాయిలను ప్రణాళిక బద్ధంగా తీర్చుకొస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ దొండపాటి స్వాములు, గొంది సర్పంచ్ అంజిబాబు, నాగేంద్ర, కో–పల్లి శ్రీనివాస్, చెన్నం శెట్టి నాగు, శ్రీనివాస్, రేవు ప్రభుదాసు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీసీలు ఐకమత్యంగా పోరాడినప్పుడే రాజ్యాధికారం



- చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి
- కుల గణన చేసే ముందు జన గణన చేపట్టాలి
: డాక్టర్ షేక్ సులోమాన్

**విశాఖపట్నం/నరసాపురం,మేజర్‌న్యూస్:** బీసీలు ఐకమత్యంగా పోరాడినప్పుడే రాజ్యాధికారం సాధించగలరని, ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా కాలంతో పాటు మనం కూడా మారాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని బిసీ వెల్ఫేర్ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ షేక్ సులోమాన్ అన్నారు. విశాఖపట్నం డాబా గార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో బీసీ వెల్ఫేర్ జేఏసి రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా సులోమాన్, విశాఖ పట్నం జిల్లా అధ్యక్షుడుగా న్యాయవాది బూరాడ వెంకటరమణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా మహ్మద్ హబీబ్ భాషా,రాష్ట్ర కార్యదర్శులుగా బొడ్డు కృష్ణ భగవాన్, ఏ రాము నాయుడులను ఏకగ్రీవంగా నియమిస్తూ వారికి బీసీ వెల్ఫేర్ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు అంగిరేకుల ఆదిశేషు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పెంటకోట వెంకట్రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొడ్డేపల్లి రఘు, మహిళ విభాగ రాష్ట్ర అధ్యక్షురాలు నాగేశ్వరిలు నియామక పత్రాలు అందించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా షేక్ సులోమాన్ మాట్లాడుతూ చట్ట సభలలో బిసి రిజర్వేషన్ ప్రవేశ పెట్టిన రోజే బిసిలకు న్యాయం జరుగుతుందన్నారు. మారుతున్న కాలంతో పాటు మనం కూడా మారాలన్నారు. అవకాశాలు పెరుగుతు న్నప్పుడు, సాంకేతికత వచ్చినపుడు కులవృత్తులు కూడా మారుతా యన్నారు. రాజకీయాలకు అతీతంగా బీసీలందరూ ఐక్యమత్యంగా పోరాడినపుడే రాజ్యాధికారం సాధించవచ్చునని అన్నారు. బీసీల్లో మేధావులు, ఉన్నత విద్య వేత్తలు, సంఘ సంస్కర్తలు, సామాజిక స్పృహ కలిగిన వ్యక్తులతో బీసీ వెల్ఫేర్ జెఏసి సేవలు అందిస్తుందని, అందువల్లే తాను కూడా తన వంతు సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో బీసీ వెల్ఫేర్ జెఏసి రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించానని సులోమాన్ అన్నారు. అంగిరేకుల ఆదిశేషు, పెంటకోట వెంకట్రావు, బొడ్డేపల్లి రఘులు మాట్లాడుతూ అట్టడుగు వర్గాలను అందలం ఎక్కించడమే బీసీ వెల్ఫేర్ జెఏసి లక్ష్యమన్నారు.చట్టసభల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలన్నారు.రాష్ట్రంలోఉన్న వివిధ వెనుకబడిన కులాలలకు కేంద్రంలో తక్షణమే ఓబీసీలుగా గుర్తించాలన్నారు. న్యూ ఢిల్లీలో ఉన్నత విద్యా శాఖల జనరల్ మేనేజర్‌గా పనిచేసి ప్రస్తుతం ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా,ఆంధ్రా యూనివర్సిటీ ప్రొఫెసర్ గా,కాకినాడ జేఎన్టీయూ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విదేశీ విద్యార్థుల విభాగానికి సలహాదారుగా వ్యవహరిస్తున్న షేక్ సులోమాన్ తమ బీసీ వెల్ఫేర్ జెఏసి రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించడంతో తమ సంఘానికి మరింత బలం చేకూరుతుం దన్నారు.బీసీల అభివృద్ధికి సులోమాన్ విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# ఏజన్సీ బంద్‌కు సిపిఎం సంపూర్ణ మద్దతు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఈనెల 11,12 తేదీల్లో రాష్ట్ర వ్యాపితంగా జరుగుతున్న ఏజన్సీ ప్రాంత బంద్ కు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ తరపున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1/70 చట్ట సవరణను నిరసిస్తూ, జి.వో.నెం: 3ను పునరుద్ధరించాలని, గిరిజనుల హక్కులు పరిరక్షించాలని కోరుతూ రెండు రోజులపాటు ఏజన్సీ మండలాల్లో జె.ఎ.సి.ఆదివాసీ గిరిజన సంఘ ఆధ్వర్యంలో జరిగే బంద్ కు సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతోందని, బంద్ జయప్రదానికి సిపిఎం నాయకులు, కార్యకర్తలు సహకరించాలని ఆయన తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో 1/70 చట్టం జీవనాడిగా ఉందని అన్నారు. అటువంటి ఈ చట్టాన్ని సవరించి గిరిజనులకు చెందాల్సిన భూములను గిరిజనేతర భూస్వాములకు అన్యాక్రాంతం చేసేందుకు, కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు ఏ.పి. రాష్ట్రఅసెంబ్లీస్పీకర్ అయ్యన్నపాత్రుడు సవరిం చాలని వ్యాఖ్యాలు చేయడం తగదన్నారు. భేషరతుగా ఈ వ్యాఖ్యాలను ఉపసంహరించుకోవాలని,క్షమాపణలుచెప్పాలని, రాజ్యాంగం పై ప్రమాణం చేసి పదవి స్వీకరించిన అయ్యన్నపాత్రుడు అదే రాజ్యాంగ బద్ధంగా ఉన్న షెడ్యూల్ చట్టాలను సవరించాలని వ్యాఖ్యాలు చేసినందుకు ఆయన తన పదవికి రాజీనామా చేయాలని రవి డిమాండ్ చేశారు. ప్రస్తుతం 1/70 చట్టం ఉండగానే ఏజన్సీ మండలాలైన పోలవరం, బుట్టాయిగూడెం,జీలుగుమిల్లి మండలాల్లో దాదాపుగా 55వేల ఎకరాలు అన్యాక్రాంతమైనవి అని చెప్పి 15 ఏళ్ళ క్రితం నిండు సభలో అప్పటి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రెడ్యానాయక్ ప్రకటించారని గుర్తు చేశారు. గిరిజన కోటాతో ఈ ప్రాంత పోలవరం ఎం.ఎల్.ఎ.గా గెలిచిన చిర్రి బాలరాజు నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం బాధాకరమన్నారు. అయ్యన్న పాత్రుడి వ్యాఖ్యలపై పోలవరం ఎం.ఎల్.ఎ. స్పందించాలని,ఆ వ్యాఖ్యా లను వెనక్కి తీసుకోవాలని, అటువంటి వ్యాఖ్యాలు చేసిన వారిపై చర్యలు తీసుకొనేలా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్పైన,కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబుపైన వత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

# మంత్రి రామానాయుడు దృష్టికి జిన్నూరు సమస్యలు



**పోడూరు,మేజర్ న్యూస్ :** మండలంలో జిన్నూరు గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులు రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఆయనకు వినతి పత్రాలను అందజేశారు. నరసాపురం - నిడదవోలు కాలవపై జిన్నూరు వద్ద గత 12 ఏళ్ల క్రితం చేపట్టిన వంతెన నిర్మాణం పనులు మధ్యలోనే నిలిచిపోయాయని దీంతో శిథిలావస్థలో ఉన్న పురాతనమైన పాత ఇరుకుగా ఉన్న వంతెనంపైనే భయభ్రాంతులు చెందుతూ ప్రయాణిస్తు న్నామని మంత్రికి అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. పాలకొల్లుకు సమీపంలో రెండు కిలోమీటర్లు దూరంలో ఉన్న జిన్నూర్ నుంచి పాలకొల్లుకు నిత్యం వందల కొద్ది వాహనాలు, స్కూల్ బస్సులు వెళ్తాయని, అలాగే వంతెనంపై నుంచి స్కూలు విద్యార్థులు,గ్రామ ప్రజలు ప్రయాణిస్తూ నిత్యం రద్దీగా ఉంటుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. శిథిలావస్థలో ఉన్న వంతెన స్థానంలో దాని పక్కనే కొత్త వంతెనం నిర్మాణ పనులు చేపట్టారని పనులు పూర్తి చేయకుండా మధ్యలోనే నిలిపివేశారని దీంతో జిన్నూరు గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కొత్త వంతెన పనులు పూర్తి చేసి ప్రారంభించాలని మంత్రి నిమ్మల రామానాయుడుకు అందించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే గ్రామంలో ప్రజలకు తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నామని మరో వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రధాన కాలువ నుంచి చెరువులోకి వచ్చే పైపులైన్ గొట్టాలు బురద మలినాలతో నిండిపోయి మంచినీళ్లు దుర్వాసన వస్తున్నాయని, చెరువు గట్టుపై చెత్తాచెదారం పేరుకుపోయి దుర్భరంగా ఉందని దీంతో మంచినీళ్లకు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ప్రస్తుతం బోరు నీరు తాగుతున్నామనీ వినతిపత్రంలో పేర్కొన్నారు. మంత్రి రామానాయుడు వెంటనే ఇరిగేషన్ డిపార్ట్మెంట్, సంబంధిత అధికారులతో మాట్లాడారు. కొత్త బ్రిడ్జి పనులు కూడా తొందరగా అయ్యేలాగా చూస్తానని, సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో గ్రామ ప్రజలందరూ మంత్రి రామానాయుడుకు శుభాకాంక్షలు తెలియ చేశారు. దండు వెంకట గోపాలకృష్ణరాజు,దేవళ్ల ప్రసాదు,భూపతి రాజు సత్యనారాయణ రాజు,విటాకుల రమణారావు,పెన్మెత్స పెదబాబు, పెన్మెత్స చినబాబు, కోసూరి సుబ్బరాజు, కోసూరు రాజా,కాశి రాజు, తదితరులు వినతి పత్రాలు అందజేసిన వారిలో ఉన్నారు.

## నేడు యునాని వైద్యశాలలో ప్రత్యేక వైద్య శిబిరం

**ఏలూరు,మేజర్ న్యూస్:** అంతర్జాతీయ యునాని దినోత్సవం సందర్భంగా ఈనెల 11వ తేదీ మంగళవారం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని యునాని వైద్యశాలలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వ యునాని వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డా.జి. రఘునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.

వైద్య శిబిరాన్ని ఆయుష్ శాఖ ప్రాంతీయ ఉపసంచాలకులు డా. కె.కల్పనా కటాక్షం ప్రారంభిస్తారని,వైద్య శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులకు పరీక్షలు చేసి,మందులను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. యునాని వైద్యంపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డా.రఘునాథ్ కోరారు.

# మహాశివరాత్రి ఉత్సవాలపై ఆర్‌డిఓ దాసిరాజు సమీక్ష




**పాలకొల్లు,మేజర్ న్యూస్:** తాసిల్దార్ కార్యాలయము నందు నరసాపురం ఆర్డీవో దాసిరాజు సమక్షంలో అన్ని డిపార్టెంట్లు, అధికారులు తో కోఆర్డినేటు సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు, శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి ఉత్సవంలు సందర్భముగా ఫిబ్రవరి 26వ తేదీన భక్తులకు ఏ విధమైన అసౌకర్యం లేకుండా శీఘ్రదర్శనము చేయించుట కొరకు భక్తుల కొరకు తీసుకొనవలసిన చర్యలు నిమిత్తం పలువురు పలు సూచనలు చేశారు, పాలకొల్లు మున్సిపల్ కమిషనర్ పార్థసారథి,పట్టణ సిఐ కోలా రజిని కుమార్, జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి ఈవి సుబ్బారావు,శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ముచ్చర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు,

# ప్రతి ఒక్కరు సోలార్ పవర్ సద్వినియోగం చేసుకోవాలి



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ వాడకం వల్ల భవిష్యత్తులో విద్యుత్ సంక్షోభం వచ్చే అవకాశం ఉందని దీనిని ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరు సోలార్ పవర్ సద్వినియోగం చేసుకోవాలని నరసాపురం ఆర్డీవో దాసిరాజు కోరారు. పాలకొల్లు రూరల్ పంచాయతీ వద్ద సోమవారం విద్యుత్తు సోలార్ వాడకంపై జరిగిన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రకృతి అందించిన ఎన్నో సంపదను విరివిగా వాడటం వల్ల వనరులు రోజురోజుకు తగ్గుతున్నాయని చెప్పారు. 30 సంవత్సరాల పాటు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గృహస్తుడు సోలార్ ప్లేట్లను తమ ఇండ్ల వద్ద వేసుకొని రాబోయే సంక్షోభాన్ని నుంచి గట్టెక్కాలని కోరారు. విద్యుత్ శాఖ ఎస్ఇ రఘునాథ్ బాబు మాట్లాడుతూ సోలార్ పవర్ కు పెట్టుబడి ఎక్కువగా కనిపించినా సబ్సిడీ ఉంటుందని బ్యాంకు లోన్ వస్తుందని వాడకం బాగా మిగిలిన విద్యుత్తు విద్యుత్ శాఖకు అమ్మవచ్చని తద్వారా వ్యాపారం కూడా చేసుకున్నట్లు అని చెప్పారు. ఇంకా సమావేశంలో విద్యుత్ శాఖ ఈఈ మధు కుమార్, డిఈ రాంబాబు,ఇపిఆర్డి మూర్తి బాబు, తహశీల్దార్ యద్ల దుర్గా కిషోర్, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ, సోలార్ డీలర్లు దొడ్డా కిషోర్, గోపాల కృష్ణ,జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# కరుడు కట్టిన ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగల అరెస్ట్







**– 13 కిలో వెండి,251 గ్రాముల బంగారం,**
**మోటర్ సైకిల్‌తో కలిపి రూ.23 లక్షల ఆస్తి స్వాధీనం**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు పరిసర ప్రాంతాలలో ఇటీవల జరిగిన దొంగతనాల కేసుల్లో నిందితులను గుర్తించి, వారి వద్ద నుండి 251 గ్రాముల బంగారు ఆభరణాలు, 13 కిలోల వెండి వస్తువులు,ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. డి.ఎస్.పి డి.శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో,సిఐలు వి.కోటేశ్వరరావు,పి.కృష్ణ, సిహెచ్ రాజశేఖర్, ఎస్ ఐ కె. ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటయ్యాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, నేరాలు జరిగిన ఆధారాలును బట్టి సిసిఎస్ సిఐ సిహెచ్ రాజశేఖర్ కైకలూరు టౌన్ సిఐ కృష్ణ నిందితులను గుర్తించి, హనుమాన్ నగర్ బ్రిడ్జి వద్ద అదుపులోకి తీసుకున్నారు. ముద్దాయిల విచారణలో కొత్తూరు ఇందిరమ్మ కాలనీలో మరొక ముగ్గురిని అరెస్ట్ చేసి, వారి వద్ద దొంగిలించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

**ముద్దాయిల వివరాలు..**వెంపల చంటి భీమవరం, పశ్చిమ గోదావరి 105 కేసులు (ఆంధ్ర), 6 కేసులు (తెలంగాణ) కోసూరి శ్రీనివాసరావు హైదరాబాదు 20 కేసులు (ఆంధ్ర, తెలంగాణ) సాకా మార్రాజు అలియాస్ ప్రకాష్ – భీమవరం పోతుల అమ్మిరాజు భీమవరం, గోగులమండ సాల్మన్ రాజు, భీమవరంముద్దాయిలు. వెంపల చంటి, కోసూరి శ్రీనివాసరావు కలిసి బైక్‌పై వెళ్లి రాత్రి తాళం వేసిన ఇళ్లు గుర్తించి, ఇనుప రాడ్‌తో తాళాలు పగలగొట్టి దొంగతనం చేసేవారు. చోరీ చేసిన ఆభరణాలను ఇతర ముగ్గురికి ఇచ్చి అమ్మడం, తాకట్టు పెట్టడం ద్వారా డబ్బును పంచుకునేవారు. దొంగిలించబడిన ఆస్తి బంగారం – 182 గ్రాములు (69.5 గ్రాములు డి ఆర్ యు గోల్డ్ , ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు) వెండి – 13.1 కిలోలు మోటార్ సైకిల్ – 1గతంలో పోలీస్ ఉన్నతాధికారులు ఇళ్ళళ్ళలో కూడా నేరాలు చేసిన చరిత్ర ఉన్నధి ఈ ముద్దాయిలపై ఏలూరు, కాకినాడ, గుంటూరు, భీమవరం, హైదరాబాదు, ఖమ్మం సహా వివిధ పోలీస్ స్టేషన్లలో సుమారు 16 కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, ఏలూరు సిసిఎస్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్సైలు వెంకట్ కుమార్, శ్రీనివాస్ ప్రసాద్, ఏఎస్ఐ పూర్ణచంద్రరావు, రాజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఓం ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సాపురం నుండి ఎమ్మెల్సీ అభ్యర్థిగా వీర మహిళ



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** ఈ నెల 27న ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికకు పోటీ జరగనుంది. తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పేరా బత్తుల రాజశేఖర్ పోటీలో నిలిచారు. సోమవారం ఏలూరులోని జిల్లా కలెక్టరేట్లో నామినేషన్ దాఖలు చేశారు. ఆయన గెలుపు కోసం కూటమి పార్టీల నాయకులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఇదిలా ఉండగా నరసాపురం నియోజకవర్గం జనసేనలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ, వీర మహిళగా కొనసాగుతున్న పిప్పళ్ళ సుప్రజ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఉమ్మడి పార్టీల అభ్యర్థిగా ఆ పార్టీ ల అధిష్టానం పేరా బత్తుల రాజశేఖర్ ను పోటీలో దింపినప్పటికీ, వీర మహిళ పోటీ లోనిలవడం చర్చనీయాంశమయ్యింది. గత కొద్ది రోజులుగా సుప్రజ పోటీ చేస్తారనే వార్త జనసేన నాయకులకు తెలిసి ఆమెతో సంప్రదింపులు జరిపినప్పటికీ ససేమిరా అన్నట్లు చెబుతున్నారు.

ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పార్టీలో కీలక వ్యక్తులను సంప్రదింపులకు పంపినప్పటికి ఒప్పుకోలేదని, ఏది ఏమైనా పోటీ చేసి తీరతానని చెప్పినట్లు ఆ పార్టీ నాయకుడు ఒకరు తెలిపారు. జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యురాలుగా కొనసాగుతూ పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పోటీలో నిలిచిన సుప్రజా పై ఏమి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# గంజాయి స్వాధీనం చేసుకున్న 'గూడెం' పోలీసులు

**– రూ.1లక్ష 30వేల విలువైన 13 కేజీల గంజాయి స్వాధీనం**



తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ : ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్న ఎన్ని అంశాలు పెట్టిన మత్తు లో చేస్తున్న పలు మార్గాలను పోలీసులు చేదిస్తూ వస్తున్నారు. గంజాయిని అక్రమంగా విక్రయిస్తున్న పలువురి వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి పెద్ద మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ డి. విశ్వనాథ్ పేర్కొన్నారు. స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలను వెల్లడించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో యువత తప్పుడు మార్గంలో అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. పట్టణానికి చెందిన కమ్మ అరవింద్, ముసునూరి దుర్గా ప్రసాద్, నల్లజర్ల మండలం తెలికిచెర్ల గ్రామానికి చెందిన గుండుగోలు మురళి, కంకిపాటి నాగరాజు, పెరవలి మండలం తీపర్రు గ్రామానికి చెందిన కరాటం బాలకృష్ణ, నల్లి శ్రీనివాస్లు ఋందంగా ఏర్పడి తాడేపల్లిగూడెం పట్టణంలోని యువత, కళాశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని గంజాయి అమ్మకాలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీన రైల్వే గూడ్స్ షెడ్ రోడ్డులో అక్రమంగా గంజాయి కలిగి ఉన్నారనే సమాచారం మేరకు తనిఖీలు చేపట్టామన్నారు. ఋందంలోని ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.1లక్ష 30వేల విలువైన 13.288 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. పట్టణానికి చెందిన కమ్మ అరవింద్ పరారీలో ఉన్నారని పేర్కొన్నారు. అక్రమంగా గంజాయి విక్రయించిన, కొనుగోలు చేసినా చట్టరీత్యా నేరమన్నారు. యువత మారకద్రవ్యాల జోలికి పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో పట్టణ సిఐ సుబ్రహ్మణ్యం, ఎస్సై పి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ మనుగడకోసం కులాల మధ్య చిచ్చు

**– ముండూరులో దళితుల ఆవేదన**



**పెదవేగి,మేజర్ న్యూస్:** రాజకీయ మనుగడకోసం గ్రామంలో ఓ రాజకీయ నాయకుడు కులాల మధ్య చిచ్చు రేపుతున్నాడని ముండూరు గ్రామ దళితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పెదవేగి మండలం ముండూరు గ్రామంలో కొద్దిరోజులుగా స్మశాన వాటిక విషయంలో వివాదం రేగుతోంది. దీన్ని పురస్కరించుకొని చిన దళితవాడ గ్రామపెద్దలు సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామంలో జరుగుతున్న అంశాలను వివరించారు. గ్రామంలో దళితులు చింతల చెరువును ఆనుకుని ఉన్న స్థలాన్ని స్మశానవాటికగా ఉపయోగిస్తున్నామన్నారు. దానిలో తుమ్మచెట్లు పెరిగి, అంత్యక్రియల సమయంలో ఇబ్బందిగా ఉండడంతో ఆ తుమ్మ చెట్లను తొలగించి, స్మశానవాటికను బాగుచేయించాలని సమీప రైతును మేమంతా అభ్యర్థించగా ఆ రైతు స్మశానవాటిక స్థలాన్ని శుభ్రం చేయించారని దళితవాడ గ్రామపెద్దలు వివరించారు. దీంతో తన రాజకీయ మనుగడకు దెబ్బతిరటుందనే భయంతో గ్రామానికి చెందిన రాజకీయ నాయకుడు దళితులను కొంతమందిని రెచ్చగొచ్చి,కుల చిచ్చును రేపి,వివాదానికి ఆజ్యం పోశారని వారు ఆరోపించారు. దీంతో రెం డునెలలుగా గ్రామంలో మేమంతా 'కంటిమీద కునుకులేకుండా బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నామని వారు ఆవేదనగా చెప్పారు. ఓ రాజకీయ నాయకుని స్వార్థం గ్రామంలో రెండు కులాలమధ్య వివాదంగా మారిందని వారు పేర్కొంటున్నారు. దీనిపై అదికారులు. ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి, వివాదాన్ని పరిష్కరించాలని వారు వేడుకుంటున్నారు. ఈ సమావేశంలో దళితవాడ గ్రామపెద్దలు బట్టు భీమయ్య, రాజారావు, రాజు, నాగరాజు, ప్రభాకరరావు, కొండయ్య తది తరులు పాల్గొన్నారు.

## మహిళలు,బాలికల రక్షణ కోసం అభయ రక్షక దళం కృషి






**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు,ఎస్సై కాంతిప్రియ సిబ్బందితో మహిళా రక్షణ కోసం అభయ రక్షక దళం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు ,బాలికల రక్షణను దృష్టిలో ఉంచుకొని, అభయారక్షక దళ సభ్యులు గస్తీ నిర్వహిస్తున్నారు. వారు సైబర్ నేరాలు, మహిళలపై ఆకతాయిల వేధింపులు, ఇతర భద్రతా సమస్యల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో, అభయ వాహనం ద్వారా ప్రజలకు దృశ్యరూపంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో సైబర్ నేరాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాలు, మహిళల భద్రతకు అవసరమైన సూచనలు,ఆత్మరక్షణ పద్ధతులపై మార్గదర్శనం అందిస్తున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా మహిళలు, బాలికలు తమ భద్రతకు సంబంధించిన సమాచారం పొందుతూ, అజాగ్రత్తగా ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకునే అవకాశం కలుగుతుందన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 112 సైబర్ నేరాల నిర్మూలన కొరకు 1930 బాల్య వివాహాల నిర్మూలన కొరకు 1098 అసాంఘిక కార్యకలాపాల నిర్మూలన కొరకు ఏలూరు జిల్లాలో వాట్సాప్ నెంబర్ 9550351100ల సేవలను ప్రజలు వినియోగిం చుకోవాలని ప్రజలకు అభయ రక్షక దళ సభ్యులు అవగాహన కలిగిస్తున్నారు.